క్లుప్తంగా

వాహనాలు తనిఖీ

లక్ష్మణచాంద: మండలంలోని కనకాపూర్ వద్ద మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీ సమాచారం తెలిసి పలువురు వాహనదారులు పెట్రోల్ బంక్ సమీపంలో నిలిపివేయడంతో రోడ్డుపై బారులు తీరాయి. పోలీసులు వెళ్లిన తర్వాతనే వాహనదారులు అక్కడ నుంచి వెళ్లారు.

పీజీ సెట్‌లో ప్రతిభ



నవీన

లక్ష్మణచాంద: పీజీ ఎంట్రెన్స్ పరీక్షలో మండలంలోని పొట్టపెల్లి గ్రామానికి చెందిన జె.నవీన రాష్ట్ర స్థాయిలో 91వ ర్యాంకు సాధించింది. మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రకటించిన పీజీ సెట్ ఫలితాల్లో పొట్టపెల్లికి చెందిన జడ్డి మల్లన్న–సాయవ్వ దంపతుల కూతురు నవీన ఎం.ఏ తెలుగు విభాగంలో 91వ ర్యాంక్ సాధించింది. నవీన ఆదిలాబాద్‌లోని మహిళా గురుకుల కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీ) పూర్తి చేసింది. ఆమెను పలువురు గ్రామస్తులు అభినందించారు.

వెనుకబడ్డ విద్యార్థులపై దృష్టి సారించండి



జవాబు పత్రాలు పరిశీలిస్తున్న గోపిచంద్

లక్ష్మణచాంద: తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉమ్మడి జిల్లా ఆర్‌సీవో గోపిచంద్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని రాచాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల జవాబుపత్రాలను, నోట్‌బుక్‌లను పరిశీలించారు. ప్రశ్నలు వేసి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. కాస్మోటిక్ చార్జీల కోసం ప్రతి విద్యార్థికి పోస్టల్ ఖాతా తెరవాలని అధికారులను ఆదేశించారు. ఏటీపీ నారాయణ, అధ్యాపకులు నాగరాజు పాల్గొన్నారు.

గృహలక్ష్మి సర్వే

సోన్: మండలంలోని లోకల్‌వెల్మల్ గ్రామంలో మంగళవారం గృహలక్ష్మి సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శివరాజ్ క్షేత్రస్థాయిలో పలువురి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇప్పటివరకు 45మంది దరఖాస్తులు పరిశీలించామన్నారు. ఆర్ఐ విజయ, కార్యదర్శి స్వరూప తదితరులు ఉన్నారు.

పర్యావరణంపై అవగాహన

ముధోల్: మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాలలో మంగళవారం ఐఐఐటీ ప్రొఫెసర్ హెడ్ ఆఫ్‌ది తెలుగు డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు డాక్టర్ రాములు ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ బదులు పేపర్ ప్లేట్‌లు, వెదురు వస్తువులను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయినాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్ల కేటాయింపుపై విచారణ చేయాలి

ఖానాపూర్: పట్టణంలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్లను అనర్హులకు కేటాయించి అర్హులకు అన్యాయం చేశారని.. దీనిపై విచారణ జరపాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శులు పీటర్, సురేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంతిభవనంలో విలేకరులతో మాట్లాడారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై, డబ్బులు వసూలు చేసి అనర్హులకు ఇళ్లను కేటాయించారన్నారు. అంతకుముందు గద్దర్ మృతికి సంతాపంగా మౌనం పాటించారు. స్వరూప, రేఖ, గణేష్, కవిత, ముత్తవ్వ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సర్వే



ఇంటింటి సర్వే చేస్తున్న విద్యార్థులు

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాంనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, ఆశావర్కర్లతో కలిసి బోదకాలు, ఇతర వ్యాధుల బారిన పడకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. అనంతరం మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఆర్.నాగేశ్వర్, వి.సరితారాణి, నరేందర్, రమణ, మతిన్ పాల్గొన్నారు.

సమస్యల్లేకుండా చూస్తాం

భైంసారూరల్: గ్రామాల్లో విద్యుత్ సమస్యల్లేకుండా చూస్తామని డీఈ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వాటోలి గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు భూమిపూజ చేశారు. వదులు తీగలను సరిచేయడంతోపాటు కూలేలా ఉన్న స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. సర్పంచ్ నిఖిత, డీఎల్‌పీఓ శివకృష్ణ, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, సచిన్‌పటేల్, వైద్యనాథ్, సిబ్బంది తదితరులున్నారు.

బిల్లులు ఇవ్వాలని నిరసన

- వాడీవేడిగా కుభీర్ సర్వసభ్య సమావేశం
- అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం
- గ్రామాల్లోని సమస్యలు పట్టించుకోవడం లేదని సర్పంచ్‌ల ఆవేదన



ప్రభుత్వ భూములు అప్పగించాలని డిప్యూటీ తహసీల్దార్ పద్మకు వినతిపత్రం ఇస్తున్న రాజేందర్

కుభీర్: పంచాయతీలకు ఏప్రిల్ నుంచి బిల్లులు రాకపోవడంతో నిర్వహణ కష్టంగా మారిందని.. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని సర్పంచ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీబాయి అధ్యక్షతన కుభీర్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిగ్వా, మాలేగాం, దొడర్నా, సిర్పెల్లి, సౌనా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ నాలుగు నెలలుగా నిధులు పారిశుధ్య కార్మికులకు జీతాలివ్వడం, వీధిదీపాలు ఏర్పాటు చేయడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరు క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, ఉపాధి బిల్లులు ఇప్పటికీ రాలేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు సైతం స్పందించడం లేదని వాపోయారు. ఈ విషయమై ఈజీఎస్ ఏపీవో హరిలాల్ మాట్లాడుతూ త్వరలో బిల్లులు వచ్చేలా చూస్తామన్నారు.

ప్రభుత్వ భూములు అప్పగించండి..

పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములను తమకు అప్పగిస్తే వాటిని అమ్మి గ్రామాలను అభివృద్ధి చేస్తామని సిర్పెల్లి సర్పంచ్ పబ్బ రాజేందర్ డిప్యూటీ తహసీల్దార్ పద్మకు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లోని సమస్యలు చెప్పుకుందామంటే అధికారులు తమ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని కింద కూర్చొని ఆయన నిరసన తెలిపారు. అధికారులు సర్ది చెప్పడంతో విరమించారు.

సరఫరా కాని భగీరథ జలం..

గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు లీకేజీలు ఏర్పడి నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని పేర్కొన్నారు. స్పందించిన భగీరథ అధికారి ఏఈ రాజన్న మాట్లాడుతూ మరమ్మతులు చేయిస్తామని అన్నారు. అంతకుముందు వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి విన్పించారు. సమావేశంలో జెడ్పీటీసీ అల్కాతాయి, వైస్ ఎంపీపీ మోహినొద్దీన్, ఎంపీడీవో లింబాద్రి తదితరులు ఉన్నారు.

గంటలో ముగించేశారు..

- సాదాసీదాగా నిర్మల్‌రూరల్ మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన నిర్మల్‌రూరల్ మండలం సర్వసభ సమావేశం సాదాసీదాగా ముగిసింది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన 12 గంటలకు ప్రారంభమైంది. కేవలం గంటలోనే సమావేశం ముగించేశారు. దీనికి ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి అవకాశం ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. అనంతరం ఎజెండాలోని అంశాలపై చర్చించారు. ఈ నెల 26న నిర్వహించే తెలంగాణకు హరితహారంలో భాగంగా ప్రతి పంచాయతీలో 500 మొక్కలు నాటాలని ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు

- వర్షాలకు తమ గ్రామంలో రోడ్లు దెబ్బతిన్నాయని.. మరమ్మతులు చేయించాలని వెంగవాపేట్, సీలాయిపేట్ సర్పంచులు గంగన్న, సాయన్న కోరారు
- ప్రభుత్వ పథకాల గురించి అధికారులు తమకు సమాచారం ఇవ్వడం లేదని కొండాపూర్ సర్పంచి గంగాధర్ పేర్కొనగా తప్పనిసరిగా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఎంపీపీ సూచించారు.
- కొట్ల(కె)లో పాఠశాలలో చెట్లపై కోతులు వచ్చి పిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని.. సమస్య పరిష్కరించాలని సర్పంచ్ లక్ష్మి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సంతోష్ దృష్టికి తీసుకెళ్లారు.

స్వాతంత్ర దిన వేడుకల్లో ప్రశంసాపత్రాలను అందుకున్న ఎంపీడీవో సాయిరాం, సోన్ ఎంపీఓ ఖలీంను సన్మానించారు. మెడికల్ ఆఫీసర్ సౌమ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ముఠాపూర్ పీఏసీఎస్ చైర్మన్ గంగాధర్, ఎంపీడీవో సాయిరాం పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్



సర్టిఫికెట్ అందిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: మహిళలు ఉచితశిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్ శిక్షణ పొందిన 105 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను ఎమ్మెల్యే అందజేశారు. ఖానాపూర్, కడెం, పెంబి మండలాల మహిళలకు 90రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోహిద్, పుప్పాల శంకర్, వాల్‌సింగ్, గజేందర్, నాగేష్, పెద్దినర్సయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హన్మాండ్లు, నిర్వాహకులు రవి, రాజేశ్వరి, నాగేశ్వర్, అమీర్ తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి యోగా పోటీలు ప్రారంభం..

కడెం: విద్యార్థులు చదువుతోపాటు యోగా తదితర రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మండలంలోని అంబారిపేట్ గ్రామంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–14, అండర్–17 విభాగాల్లో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీలను వారు ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్, హెచ్‌ఎం ప్రేమ్‌దాస్, ఎస్ఎంసీ చైర్మన్ నరేశ్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ రమణారావు, పేటా కార్యదర్శి భోజన్న, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ సింధూజ, కార్యక్రమ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

పెంబి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రేఖానాయక్ అందజేశారు. కార్యక్రమంలో పుప్పాల శంకర్, ఎంపీటీసీ రామారావ్, కోఆప్షన్ సభ్యుడు మతిన్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఆయుష్ కరదీపిక ఆవిష్కరిస్తున్న వైద్యులు

నిర్మల్‌రూరల్: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డాక్టర్ గంగాధర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జుమ్మేరాత్‌పేట్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుతువులు మారినప్పుడు రోగాలు విజృంభిస్తాయని.. వాటిని ఇంట్లో పెరిగే మొక్కలతో అరికట్టవచ్చన్నారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ మాట్లాడుతూ ఆయుర్వేదంతో అందరికీ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. విద్యార్థులు యోగా, మెడిటేషన్ ద్వారా శారీరకంగా మానసికంగా బలంగా మారవచ్చన్నారు. అనంతరం ఆయుష్ ఆరోగ్యకరదీపిక ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. ఫార్మసిస్ట్ ఫణిందర్, ఉపాధ్యాయులు దత్తురాం, లక్ష్మణ్, మనోహర్, ప్రేమల, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

నేడు అడెల్లిలో బహిరంగ వేలం

సారంగపూర్: జిల్లాలో ప్రసిద్ధ అడెల్లి మహాపోచమ్మ ఆలయ ప్రాంగణంలో వ్యాపారం నిర్వహించుకునేందుకు బుధవారం దుకాణ సముదాయాలకు బహిరంగ వేలంపాట చేపట్టనున్నట్లు ఆలయ ఈఓ రవికిషన్‌గౌడ్ తెలిపారు. కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు, ప్యాలాలు, పుట్నాలు విక్రయించుకునే హక్కు, టెంట్లు వంటపాత్రలు అద్దెకు ఇచ్చే హక్కు, బొమ్మలు, కంకణాలు, సీడీలు, అమ్మవారి ఫొటోలు అమ్ముకునే హక్కు, ఇడుపుడు పిల్లలు తిప్పుకునే హక్కు, టోల్ ట్యాక్సు వసూలు చేసుకునే హక్కు, పూలదండలు విక్రయించుకునే హక్కుతోపాటు కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు వేలంపాట ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కల్గిన వ్యాపారులు వేలంపాటకు గంట ముందుగానే అధికారులు నిర్ణయించిన ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈవో సూచించారు.

'మంత్రి శ్రీనివాస్‌ను బర్తరఫ్ చేయాలి'



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న నాయకులు

ఖానాపూర్: హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబుపై దాడి చేసిన మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని లంబాడా జేఏసీ జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు, లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో కిషన్‌నాయక్, రాజేష్‌నాయక్, రాము నాయక్, నెహ్రూనాయక్ తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మంత్రి శ్రీనివాస్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడా జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ రాజేందర్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి తలసాని దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం మంత్రిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ సంఘం మండలాధ్యక్షుడు మురళి, హరిలాల్, శ్రావణ్, ధరావత్ రవీందర్, కిశోర్, డాక్టర్ ఉత్తం, పండిత్ నాయక్, శంకర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మంత్రి తలసానిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బంజారా సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కుభీర్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్ రాథోడ్ శంకర్, జాదవ్ గోపిచంద్, గులాబ్, అజయ్, భీంరావ్ ఉన్నారు.

ముధోల్: భైంసా ఏఎంసీ చైర్మన్ రాజేశ్‌బాబుపై దాడి చేసినందుకు మంత్రి తలసాని శ్రీనివాస్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ముధోల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనర్సాగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

కుంటాల: రాజేష్ బాబు పై దాడి అమానుషమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జీవి రమణారావు ఖండించారు. మంగళవారం కుంటాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

సాఠే ఆశయ సాధనకు కృషి చేయండి



ఉమ్రి(కే)లో జెండావిష్కరణలో పాల్గొన్న నేతలు

తానూరు: సాహిత్యరత్న సామ్రాట్ అన్నాభావు సాఠే ఆశయ సాధనకు కృషి చేయాలని మాదిగ సంఘం కమిటీ తాలూక అధ్యక్షులు ఉత్తం బాలేరావ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో అన్నాభావు సాఠే జయంతి నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. దళితులు చదువుకు ప్రాధాన్యమిచ్చి ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. అనంతరం సాఠే చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయినాథ్, వాడేకర్ లక్ష్మణ్, సాయినాథ్, గంగాధర్, అన్నాభావు సాఠే యూత్ సభ్యులు సాయినాథ్, సదానంద్, వెంకట్, లక్ష్మణ్, మనోహర్, బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని సిద్దూర్ గ్రామంలో మంగళవారం మాదిగ సంఘం ఆధ్వర్యంలో అన్నాభావు సాఠే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, అన్నాభావు సాఠే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంగాధర్, గజ్జారాం, చిన్న గజ్జారాం, పెద్ద గజ్జారాం తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్ గ్రామంలో అన్నాభావు సాఠే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సాఠే విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, సర్పంచ్ సంగెం నర్సయ్య, రత్నాకర్‌రావు, శ్యాంసుందర్, భోజన్న, సుధీర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సాయారెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న గణేశ్



నర్సాపూర్(జి)లో క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

నిర్మల్‌టౌన్: నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చి మంత్రిని సత్కరించారు. మంత్రి అల్లోల హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేశ్, లోకేశ్వరం జెడ్పీటీసీ శ్యాంసుందర్, పాకాల రాంచందర్, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

పంచాయతీగా మార్చాలని వినతి

సారంగపూర్: వంజర్ గ్రామంలో ఉన్న సత్యసాయి నగర్‌ను పంచాయతీగా మార్చాలని కోరుతూ ఆ ఊరి ప్రజలు మంగళవారం మంత్రిని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు కొరిపెల్లి రాజు, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇంద్రకరణ్‌రెడ్డికి మరోసారి బీఆర్ఎస్ టికెట్‌ను ఖరారు చేయడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో ఆపార్టీ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, జెడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, కొంద్ర రమేశ్, గోపిడి గంగారెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఫసి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: నిర్మల్ ఎమ్మెల్యే ఐకేరెడ్డికి కేటాయించడంతో మండలంలోని కనకాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీసీసీబీ వైస్ రఘునందన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, జెడ్పీటీసీ రాజేశ్వర్, పార్టీ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, ఎంపీటీసీ గణేశ్, అర్జున్‌రెడ్డి, గంగారాం, వెంకటరాజు, నరేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ఖానాపూర్: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు రూ.25వేల విలువైన దుప్పట్లు పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ పని చేస్తుందని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ది నర్సయ్య, వెంకటస్వామి, సుదర్శన్, సంజీవ్‌రావు, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌రావు, భూపతిరెడ్డి, జితేందర్, శ్రీనివాస్, మహేశ్, మల్లేశ్, నాగేశ్, రత్నం, బీరయ్య తదితరులు ఉన్నారు.

రేషన్‌కార్డులు అందించాలి

పెంబి: రేషన్‌కార్డుల కోసం మండలంలో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మంచికంటి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గిరిజనులతో కలిసి తహసీల్దార్ లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. వారి వెంట లక్ష్మి, జంగుబాయి, స్వరూప, లావణ్య, రాధ, నర్సవ్వ, తదితరులు ఉన్నారు.

హోంగార్డుల వినతి

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో ఏఐఎంఐఎం నేత హైదరాబాద్ మాజీ మేయర్ మహమ్మద్ మాజీద్ హుస్సేన్ పార్టీ ముఖ్య నేతలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా హోంగార్డుల సంఘం నాయకులు వారిని కలిశారు. పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమను రెగ్యులరైజ్ చేసేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. హోంగార్డుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజార్‌ఖాన్, ఉపాధ్యక్షురాలు జంగిలి రమాదేవి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

25న ప్రవాస యోజన

కుంటాల: ఈనెల 25న కుంటాలలో నిర్వహించే అసెంబ్లీ ప్రవాస యోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం కుంటాలలో కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. మహారాష్ట్రలోని నయగావ్ ఎమ్మెల్యే రాజేష్ పవార్ హాజరుకానున్నారని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ అప్క గజ్జారాంయాదవ్, వైస్ ఎంపీపీ పసుల నవీన్, కోఆప్షన్ సభ్యులు గౌస్, లక్ష్మణ్ పటేల్, గజేందర్, తాటి శివ, సాయినాథ్ పటేల్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు దిశానిర్దేశం

దిలావర్‌పూర్: నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఖరారు చేయడంతో క్షేత్రస్థాయిలో ఎన్నికల జోష్ కన్పిస్తుంది. గెలుపే లక్ష్యంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తనయుడు గౌతంరెడ్డి ఆత్మీయ పలకరింపు పేరుతో మండలంలోని సిర్గాపూర్, మాయాపూర్, కాల్వ, కాల్వతండా, బన్సపల్లి, కంజర్, సాంగ్వి గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరించాలని కార్యకర్తలకు సూచించారు. ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కాల్వ గ్రామానికి చెందిన 20 మంది బీజేపీ కార్యకర్తలు గౌతంరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి పీఏ నాలం శ్రీనివాస్, కె.దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ అక్షర అనిల్, రాజేశ్వర్, పి.వీ.రమణారెడ్డి, గంగారెడ్డి, మహేశ్, నందముత్యం, చంద్రశేఖర్‌రెడ్డి, వినోద్, విఠల్, నర్సారెడ్డి తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

తానూరు: మండల కేంద్రంలోని భవిత విద్యావనరుల కేంద్రంలో మంగళవారం 22 మంది దివ్యాంగులైన విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం మందులు పంపిణీ చేసినట్లు ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే శిబిరం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఆర్‌టీ భూమన్న, రాము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కడెం: సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో ఉపేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని పాతమద్దిపడగ గ్రామంలో పంచాయతీ సిబ్బందితో దోమల మందు స్ప్రే చేయించారు. సర్పంచ్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి చిటేటి నరేశ్ తదితరులు ఉన్నారు.

నేడు వోట్ ఫర్ ష్యూర్ ర్యాలీ

కడెం: కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం ఆరు గంటలకు 'వోట్ ఫర్ ష్యూర్' అనే నినాదంతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎం.రాజేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. ర్యాలీకి అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఎల్‌వోలు, యువత హాజరై విజయవంతం చేయాలని కోరారు.

పరామర్శ

లోకేశ్వరం: మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు హరీశ్ తండ్రి ఎర్రన్న ఇటీవల మరణించాడు. మంగళవారం బాధిత కుటుంబసభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామారావ్ పటేల్ పరామర్శించారు. బీజేపీ నాయకులు జయసాగర్, మంద భాస్కర్, గణేశ్, సాయన్న ఉన్నారు.

నేడు ఖానాపూర్‌కు జాన్సన్‌నాయక్

ఖానాపూర్: ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ టికెట్ దక్కించుకున్న భూక్యా జాన్సన్‌నాయక్ బుధవారం తొలిసారిగా ఖానాపూర్‌కు రానున్నారని ఆ పార్టీ నాయకులు, జాన్సన్ యువసేన సభ్యులు తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి శివాలయంలో ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీగా తెలంగాణ తల్లి చౌక్, ఎన్టీఆర్ చౌక్ మీదుగా జాన్సన్‌నాయక్ క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారని తెలిపారు. వారికి స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు రావాలని కోరారు.

నేడు బౌద్ధమహాసభ సమావేశం

తానూరు: భైంసా పట్టణంలోని నిర్సంహా టేగడి బుద్ధవిహార్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు భారతీయ బౌద్ధమహాసభ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌బాబు వాగ్మారే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి తాలూకలోని అన్ని మండలాల నుంచి బౌద్ధమహాసభ నాయకులు హాజరు కావాలని కోరారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావేరి బ్లడ్ బ్యాంక్‌లో అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో చిరంజీవి అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శ్రీరాముల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, లాంగ్డే విజయ్, మహేశ్, చందు, ప్రేమ్, రాజ్‌కుమార్, కన్నయ్య పాల్గొన్నారు.

భైంసా: భైంసాలో పలువురు చిరంజీవి అభిమానులు రక్తదానం చేశారు. చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ముధోల్ నియోజకవర్గ అధ్యక్షులు కొత్తూర్ శంకర్, భైంసా మండల అధ్యక్షులు వాడేకర్ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సన్మానం

సారంగపూర్: మండల నూతన తహసీల్దార్ శ్రీదేవిని మంగళవారం తన కార్యాలయంలో ఆలూరు మాజీ ఎంపీటీసీ తోట భోజన్న, సాయన్న, గ్రామస్తులు సన్మానించారు. ఆర్ఐ ముంతాజ్, శివకుమార్, చిన్నయ్య, రాకేష్, రమణ, తదితరులు ఉన్నారు.